క్లుప్తంగా

యూరియా కష్టాలను నిరసిస్తూ ధర్నా


ధర్నా చేస్తున్న నాయకులు

చిగురుమామిడి: చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు యూరియా కష్టాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ప్రతిరోజు గ్రామాల్లోని రైతులు యూరియా ఎప్పుడు వస్తుందో తెలియక ఆందోళనకు గురవుతున్నారని, సకాలంలో యూరియా దొరక్కపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత లేకపోవడం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా గ్రామాల్లో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి జయపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గోలి బాపురెడ్డి, నాయకులు ముద్రకోల రాజయ్య, మనోజ్, మహేందర్‌రెడ్డి, ఐలయ్య, గంగారెడ్డి, మల్లారెడ్డి, రామస్వామి, పోచయ్య, స్వామి, వీరయ్య పలువురు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదులో టీచర్లు

హుజూరాబాద్‌రూరల్: ఉపాధ్యాయుల పదోన్నతికి సంబంధించి పెండింగ్ కేసులను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు అన్నారు. బుధవారం మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావ్‌పల్లి, పోతిరెడ్డిపేట, రాంపూర్, చెల్పూర్, హుజూరాబాద్, బోర్నపల్లి, సింగాపూర్ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పదోన్నతి షెడ్యూల్ వెంటనే ప్రకటించి, ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలన్నారు. పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటిన వేతనం చెల్లించాలన్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె కాలం వేతనం చెల్లించాలని, అదేవిధంగా మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచకొండ పవన్ కుమార్, లక్కాకుల రాంప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెల్లోజు అరుణ్ కుమార్, పైడాకుల సదయ్య, తోడేంగ సంపత్ కుమార్, బి తిరుమల, జి సమ్మిరెడ్డి, వి శ్రీనివాస్ పథ్వీరాజ్ సింగ్, వెంకటేష్, ఎస్ రాజేందర్, ఎం శ్రీదేవి, యు సంపత్ రాజ్, మారుతి ప్రసాద్, దయాకర్, కె. వెంకటేశ్వర్లు ప్రశాంత్ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

రామడుగు: మండలంలోని వెదిర ప్రాథమిక పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. హెచ్‌ఎం సరళాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సమాచారం. విద్యా బోధన తీరు, పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు.

సైకిల్ అందజేత



చొప్పదండి: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన విద్యార్థిని మిరియాల శైలజ రెండు కిలోమీటర్ల దూరంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది. దీంతో డబ్ల్యూడీడబ్ల్యూఎస్ సంస్థ సహకారంతో బుధవారం హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి సైకిల్ అందించారు. సంస్థ కార్యదర్శి జమున సహకారంతో ఇప్పటికే పాఠశాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే 40 మంది విద్యార్థులకు సైకిళ్లు అందించారు. విద్యార్థులు ఆర్థిక భారం తగ్గించుకొని పాఠశాలకు హాజరవుతున్నారని, మరో 20 మంది ఈ ఏడాది కొత్తగా పాఠశాలలో చేరారని వారికి కూడా సైకిళ్లు పంపిణీ చేసేందుకు సంస్థ సభ్యులు హామీ ఇచ్చారని తెలిపారు. పరిసర ప్రాంత విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ, కె.సమత పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

రామడుగు: రామడుగులోని రైతువేదిక వద్ద బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజీ హరీశ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బొమ్మరవేని తిరుమల పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యంరెడ్డి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర నాయకులు వెన్న రాజమల్లయ్య, నాయకులు కోల రమేష్, బొమ్మరవేని తిరుపతి, బాలాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పర్శారాం గౌడ్, చెంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, స్వామి, అజయ్ పలువురు పాల్గొన్నారు.

లక్ష్మాజిపల్లిలో పోచమ్మ బోనాలు



ఇల్లందకుంట: మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో అన్ని కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనంతో ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలోని ఆంజనేయస్వామి, గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. అంటువ్యాధులు ప్రబలకూడదని గ్రామస్తులను చల్లంగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రెడ్డిసంఘం అధ్యక్షుడు నల్లా లింగారెడ్డి, వ్యవసాయమార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, రవి,రాములు, మొగిలి,ఓంకార్, చారి తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక లాభాలు


మాట్లాడుతున్న ఏడీఏ సునీత

హుజూరాబాద్: నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు సాధించవచ్చని హుజూరాబాద్ ఏడీఏ సునీత అన్నారు. పట్టణ శివారు దమ్మక్కపేటలోని రైతువేదికలో డివిజన్ ఇఫ్కో సహకారంతో నానో ఎరువులపై డీలర్లు, అభ్యుదయ రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయ యూరియా, డీఏపీతో నేల, నీరు కలుషితం అవుతుందని, పెట్టుబడి ఖర్చులు పెరుగుతాయని, నానో యూరియా, నానో డీఏపీ వంటి ద్రవరూప ఎరువులు వాడటం ద్వారా తక్కువ పరిమాణంలోనే అధిక దిగుబడి సాధించవచ్చని, నానో ఎరువుల వినియోగ సామర్థ్యం 80 శాతం వరకు ఉంటుందని, వీటిని పంటకాలంలో ఒకసారి పిచికారీ చేసుకుంటే సరిపోతుందని రైతులకు వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు నానో ఎరువులపై అవగాహన కల్పించనున్నారని వివరించారు. అనంతరం ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ నానో ఎరువుల వల్ల పంట దిగుబడి, భూసారం మెరుగుదల, రైతులకు వ్యయభారం తగ్గింపు వంటి అంశాలు వివరించారు. కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, వ్యవసాయాధికారులు సూర్యనారాయణ, గణేష్, వైదేహి, భూమిరెడ్డి, ఖాదర్ హుస్సేన్, ఏఈవో నిఖిల్, ఎరువుల డీలర్లు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో వసతులు కరువు


విద్యార్థులతో మాట్లాడుతున్న రవిశంకర్

గంగాధర: గురుకుల విద్యాలయాల్లో వసతులు లేక విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలను బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులను పరామర్శించి వివిధ సమస్యలను అడిగితెలుసుకున్నారు. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోవడం లేదని, గతేడాది సందర్శించినప్పుడు వారం రోజుల్లో సరి చేస్తామని ఇప్పటి వరకు సరి చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందేదన్నారు. గురుకులాలను సమర్థవంతంగా నడపలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. గురుకులాలను కాలక్రమేణా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, నిర్వహణ, పర్యవేక్షణ లోపంతోనే గురుకుల విద్యాలయాల్లో సమస్యలు తలెత్తుతున్నాయని, తరుచూ కలుషిత ఆహారంతో ఆసుపత్రుల్లో చేరడం బాధాకరమన్నారు. మేధావుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవడం లేదని, గురుకులాల్లోని ఉపాధ్యాయులు స్థానికంగా ఉండటం లేదని విమర్శించారు. వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని, ఇకనైనా గురుకులాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

చొప్పదండి: మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గడ్డం మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సుంకె రవిశంకర్ బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళి అర్పించారు. వెంట పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీని వాస్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, వెల్మ సత్యనారాయణరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, వెల్మ ఎవస్ రెడ్డి, క్లెం సంతో శ్ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు


ప్లాంట్‌ను సీజ్ చేయిస్తున్న కమిషనర్ అయాజ్

జమ్మికుంట: నాణ్యతా ప్రమాణాలు, నిబంధనలు పాటించని మినరల్ వాటర్ ప్లాంట్‌లపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటిని సీజ్ చేశారు. పట్టణంలో 25 మినరల్ వాటర్ ప్లాంట్‌లలో ప్రతి ఒక్కదాన్ని తనిఖీ చేస్తామని, వాటర్ క్యాన్‌లను నిబంధనల ప్రకారం 90 రోజులకు ఒకసారి మార్చాలని, గడువు ముగిసిన ప్లాంట్‌లు రిన్యూవల్ చేసుకోవాలని, తరచూ తనిఖీలు కొనసాగుతాయన్నారు. అంతేకాకుండా హోల్ సేల్ షాపు తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారని ఫైన్ వేశారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు రోగాల భారిన పడకుండా వర్షాకాలంలో నీటిని కాచి వడపోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి


రికార్డులు పరిశీలిస్తున్న డా. సాజిదా అతహరి

జమ్మికుంటరూరల్: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ ఉపకేంద్రాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. సాజిదా అతహరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల వ్యాధినిరోధక టీకాలు, రికార్డులు, రిజిస్టర్లను తదితర వాటిని పరిశీలించారు. పిల్లల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడా. రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎం రమ,ఆశా కార్యకర్తలు సుమలత, రమ, లక్ష్మి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పనులకు పంపొద్దు


మాట్లాడుతున్న ఎస్సై సురేందర్

చిగురుమామిడి: చదువుకునే పిల్లలను కూలీపనులకు పంపిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శపాఠశాలలో మానవ అక్రమ రవాణా, వివిధ నేరాలపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. మనుషుల అక్రమ రవాణాకు పాల్పడటం నేరమని, పిల్లలతో భిక్షాటన, అవయవాల దోపిడీ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, అసాంఘిక కార్యాకలాపాలు ఎక్కడ జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్‌లో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ఉపాధ్యాయులు రాము, సురేందర్, అసిఫ్ అలీ, పర్శరాములు పాల్గొన్నారు.

బురద రోడ్డుపై నాటు వేసి నిరసన



సైదాపూర్: మండలంలోని సోమారంలో ప్రధాన రోడ్డు బురదమయంకావడంతో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని, రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని, మురుగుకాలువలు, వీధుల్లో పారిశుధ్యం లోపించిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరుకు నిరసనగా బుధవారం బురద రోడ్డుపై వరినాటు వేశారు.ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య పనులు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక


సన్మానిస్తున్న కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు

హుజూరాబాద్: తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న చాంపియన్స్ ట్రోఫీలో పట్టణానికి చెందిన తూర్పాటి భూపతిరాజ్ భద్రాద్రి బ్రేవ్స్ జట్టుకు ఎంపికయ్యాడని అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంపత్ రావు, జిల్లా సెక్రెటరీ బుర్ర మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ సునీల్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా భూపతిరాజ్‌ను బుధవారం కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు, క్రీడాకారులు శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, క్రీడాకారులు గంద్ర సమ్మిరెడ్డి, రవీందర్, దామోదర్, నీరటి రమేష్ తదితరులున్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు హుజూరాబాద్ విద్యార్థిని

హుజూరాబాద్: పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు చింతల సతీష్ వర్మ కుమార్తె దివ్యాంజలికి రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్‌లో చోటు దక్కించుకుంది. జూలై 5న హకీంపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చిన రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంక్ సాధించింది. ఎంపిక పట్ల తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిహెచ్.సంపత్‌రావు, సీనియర్ క్రీడాకారులు గంద్ర సమ్మిరెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, మోటం రవీందర్, దామోదర్, సారయ్య, మహేష్, బాలకృష్ణ అభినందనలు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనం



హుజూరాబాద్: పట్టణంలో బుధవారం హుజూరాబాద్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సిరి రవి, సౌత్ ఇండియా ప్రతినిధి రాజేష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ ముఖ్య సలహాదారులు కేదార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజులు పాల్గొన్నారు. సిరి రవి మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేషన్ బలంగా ఉండాలంటే మండల అసోసియేషన్లు పట్టుకొమ్మలని మండల అసోసియేషన్ బలంగా ఉంటేనే రాష్ట్ర అసోసియేషన్ బలంగా ఉంటుందన్నారు. కుటుంబ ఆర్థిక భరోసాలో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ కుటుంబ భరోసా స్కీమ్ తీసుకువస్తే హుజూరాబాద్ మండల సభ్యులందరు వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, గౌరవ అధ్యక్షులు రాజేందర్, జిల్లా సభ్యులు రాజేష్, మురళి మోహన్, ఉపాధ్యక్షులు యాకుబ్ కుమార్, సభ్యులున్నారు.

భూమిపూజ

గన్నేరువరం: మండలంలోని మైలారం శ్రీమల్లికార్జునస్వామి ఆలయం సమీపంలోని గుట్ట వద్ద ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయ నిర్మాణానికి బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయిశర్మ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు శ్రీనివాస్, సుభాష్, సాయిచందర్, వాసు, సాయికృష్ణ, భగీరథ్, తోట, కుటుంబ సభ్యుల సహకారంతో నిర్మాణం చేపడుతున్నామని ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరాల పర్శరాములు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్



రామడుగు: మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు తరగతి ప్రతినిధిని ఎన్నుకున్నారు. హెచ్‌ఎం జీవీ రంగనాథశర్మ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రధానమని, విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి చక్కని అవకాశమన్నారు. ఎన్నికల ప్రక్రియను ఉపాధ్యాయులు అవధూత శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రవీందర్, పద్మజరాణి, కరుణాకర్ రావు, సునీత, రమేష్‌కుమార్, కవిత, శంకరయ్య, ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా విద్యార్థులు వెలుముల చరణ్, కోస్న హర్షిత్‌రెడ్డి, మండల సృజన, గుడ్ల అనిత, బండారి సిద్ధార్థలను ఎన్నుకున్నారు. ఎన్నికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుర్రం అనసూయ అభినందించారు.



ఇల్లందకుంట: మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో ఎర్రకుంట వద్ద కొన్ని రోజులుగా మిషన్‌భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. నీరంతా పక్కనే ఉన్న రోడ్డుపైకి చేరుతుందని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కేతరి సంజీవ్, పంచాయతీ కార్యదర్శి: సెల్ నం 8790343598

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

యూరియా కోసం రైతుల పడిగాపులు



శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గోదాం ఎదుట బుధవారం యూరియా కోసం రైతులు పడిగాపులు కాశారు. మెట్‌పల్లి సహకార సంఘం పరిధి కొత్తగట్టు సహకార గోదాంకు మధ్యాహ్నం యూరియా లారీ వస్తుందని తెలుసుకున్న కొత్తగట్టు, గొల్లపల్లి రైతులు క్యూ కట్టారు. యూరియా రాగానే రైతులు పంపిణీ చేయాలని గొడవకు దిగారు. ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలను సాయంత్రం వరకు పంపిణీ చేశారు. పొద్దంతా పడిగాపులు కాస్తే రెండు యూరియా బస్తాలు ఇచ్చారని కొంతమంది, యూరియా అందని రైతులు వెనుదిరిగి వెళ్లిపోయారు.


జమ్మికుంట పట్టణంలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజీవ్ గాంధీకి నివాళి

జమ్మికుంట/ఇల్లందకుంట/వీణవంక/శంకరపట్నం: హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బుధవారం కాంగ్రెస్ నాయకులు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహం, చిత్రపటాలకు నివాళి అర్పించారు. దేశానికి చేసిన ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. దేశంలో కమ్యూనికేషన్, సాంకేతిక రంగంలో విదేశీ పెట్టుబడులు, అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

సంక్షిప్త వార్తలు

- **పత్తి ధర రూ.7,600**

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్‌కు బుధవారం రైతు 18క్వింటాళ్ల పత్తిని అమ్మకానికి తెచ్చారు. గరిష్ట ధర రూ.7,600కు వ్యాపారులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం, గ్రేడ్–2 కార్యదర్శి రాజా పర్యవేక్షించారు.

- **ఫేస్ క్యాప్చరింగ్ పూర్తి చేయాలి**

చొప్పదండి: అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల ఫేస్ క్యాప్చరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి కోరారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం సందర్శించి పలు సూచనలు చేశారు. ఈకేవైసీ పూర్తి చేసి ఫేస్ క్యాప్చరింగ్, ఆధార్ ఫేస్ మ్యాచింగ్ పూర్తి చేయాలని, మూడు కేటగిరీలపై దృష్టి సారించాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు అందరి ఫేస్ క్యాప్చరింగ్ ప్రక్రియ పూర్తి చేయలని సూచించారు. ఫేస్ క్యాప్చరింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అర్హులు సహకరించాలని కోరారు. అనంతరం రుక్మాపూర్, చొప్పదండి పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్‌లను సందర్శించారు.

- **ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి**

చొప్పదండి: గణేశ్ మండపాల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని ఎస్ఐ నరేశ్ రెడ్డి కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. పోలీసులు రూపొందించిన పోర్టల్ ద్వారా మండపాల నిర్వహణ, వాటికి సంబంధించిన సమాచారం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే సరిపోతుందన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేశ్ విగ్రహాలను వారి ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ముందు సమాచారం పోలీస్‌స్టేషన్‌లో అందించాలని కోరారు. . సామాజిక మాధ్యమాలలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మరాదని, సందేహాలు స్టేషన్‌కు వచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎత్తు విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలతో ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు.

- **బండరాళ్ల తొలగింపు**

రామడుగు: వెలిచాల చెరువుతూము వద్ద గుర్తు తెలియని వ్యక్తులు భారీ బండ రాళ్లు వేయడంతో నీరు రావడంలేదని వెలిచాల గ్రామ రైతులు సమస్యను రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన స్వంత డబ్బులతో రాళ్లను తొలగించగా ఆయనకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వెలిచాల గ్రామ పరిధిలోని గుడ్డివెలుగుల పల్లికి చెందిన తాడెం మల్లయ్య ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని వెంకటేశ్వర్‌రావు మంగళవారం పరామర్శించారు.

- **స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేత**

చొప్పదండి: మండలంలోని పెద్దకుర్మపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతో ఎంఈవో మోహన్ రూ.పదివేల క్రీడా దుస్తులు విరాళంగా అందించారు. శీలం జైవిక్ పాఠశాలకు స్టీల్‌వాట్ బాటిల్స్ ఉచితంగా అందించారు.

- **కురుమ యువజన సంఘం**

చొప్పదండి: పట్టణంలోని కురుమ యువజన సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా జిట్ట కుమార్, ఉపాధ్యక్షుడిగా గుంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నిట్టు మునేశ్, కోశాధికారిగా పెద్ది సంపత్, కార్యదర్శిగా రాజన్నల రాజు, సంయుక్త కార్యదర్శిగా బండారి రాజు, కార్యవర్గ సభ్యులుగా జగన్, జిట్ట శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

- **ఆర్థికసాయం**

మానకొండూర్: మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన రఘువరన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీల ఉద్యోగుల సంక్షేమ సంఘం తరుపున రూ.34,500 బుధవారం అందజేశారు.

- **వరిలో కలుపు తీస్తుండగా పాముకాటు**

శంకరపట్నం: అర్కండ్ల గ్రామానికి చెందిన శేర్ల రేణుక (40) బుధవారం వరిలో కలుపుతీస్తుండగా పాముకాటు వేసిందని స్థానికులు తెలిపారు. భర్త కోటయ్యతో కలిసి కలుపు తీస్తుండగా పాము కాటుకు గురైంది. 108లో కరీంనగర్ తరలించారు.